# కాల్ లెటర్

రచన :
శ్రీ పంచదార్ల నూకరాజు.

అది ఒక పల్లె. ఆ పల్లెలో నాగరికత చాల తక్కువ.

అక్కడ పల్లె ప్రజలు తెల్లవారుతుండగా లేచి చేలలోకిపోవడం, పని చూచుకోవడం సూర్యుడస్తమించిన వేళకి యింటిచేరడం పరిపాటి. ఆ పల్లెలో చిన్న పోస్టాఫీసు, పంచాయితీ ఆఫీసులు వున్నాయి. ఆ పంచాయతీ ఆఫీసు ప్రక్కగా చెక్కలతో అమర్చిన గుమిచీకొట్టువుంది. ఆ కొట్టులో శేషయ్య ఒక కుట్టు మిషన్, సైకిల్ గాలి పంపు, రిపేరు సామానులు కొద్దిగా పెట్టుకొని పనిచేసుకొంటూన్నాడు. అక్కడ పల్లె ప్రజలు బట్టలు కుట్టించుకొని అపరాలు, ధాన్యం వగయిరా పంట రూపములో శేషయ్యకు ముట్టచెప్పేవారు. ధన రూపముగా యివ్వడమనేది చాలా తక్కువ.

ఆ కొట్టులో వీర్రాజు అనే కుర్రాడు పని చేస్తూన్నాడు. వీర్రాజు చాలా బీద కుటుంబీకుడు. శిథిలమైన తాటాకుల పూరిల్లు వుంది. అతనికి తల్లి, చెల్లాయివున్నారు. అతని చిన్నతనములోనే తండ్రి క్షయ వ్యాధితో చచ్చిపోయాడు. వాళ్ళకి పొలము మరియు యితర ఆస్తులు లేవు.

తల్లి కూలిపనిచేసి అతణ్ణి ఆ పల్లెకు సమీపమునున్న గ్రామంలో ఎస్.ఎస్.ఎల్.సి. వరకు చదివించింది. ఇంకను పట్టణంకు పోయి వీర్రాజుకి చదువుకోవాలని ఆశక్తివుంది. ఎందుచేతనంటే వారాలు పెట్టుకొనైన ఇంకను చదువుకోవచ్చు. కాని యీ పల్లెలో తల్లిని, చెల్లాయిని ఎవరు చూస్తారని మనసులో అనుకొని వూరుకున్నాడు. తన తల్లి ముసలదైపోయింది. చెల్లాయి మాత్రం అతడు తెచ్చినవాటితో వండి, అన్నయ్యకి, తల్లికి వడ్డించేది మిగిలినది తనుతినేది.

అతను వుద్యోగమునకై దరఖాస్తులు పెడుతూ వుండేవాడు. అపుడపుడు కాల్సువస్తే వెళ్తూండేవాడు, ఒకనాడు లేటుగా యింటర్వ్యూకి వెళ్తే, యింటర్వ్యూ అయిపోయిందని చెప్పగా. యీసారి వస్తే వేగంగా హాజరు అవాలి అని నిశ్చయించుకున్నాడు. వీర్రాజు యథాప్రకారంగా వుదయాన్నే కొట్టుకువచ్చి సైకిలికి గాలి కొడుతుండగా పోస్టుమాన్ వచ్చి "నీకు మళ్ళీ కాల్ లెటర్ వచ్చిం"దని లెటర్ యిచ్చిపోయాడు. వీర్రాజు చాలా ఆనందపడి సైకిలికి గాలికొట్టడం ఆపి, ఆ లెటర్ విప్పి చదువుతుండగా, ఆ సైకిలు తాలూకు మనిషి, "ఏ అబ్బాయి! తర్వాత చదువుకుందువుగాని ముందు నా సైకిలికి గాలి పూర్తిగా కొట్టవోయ్ బాబు" "వుండు బాబు నాకు యింటర్వ్యూ వచ్చింది! ఎపుడు రమ్మని వుందో చూస్తూన్నాను"

"తర్వాత చూచుకుందువుగాని లేవోయ్! ముందు నా పనిపూర్తి చేస్తేపోతానుగా! అపుడు తీరుబడిగా కూర్చొని ఒకసారి కాదు పదిసార్లు చదువుకో" "అది కాదండీ! ఎపుడు రమ్మన్నారో తారీఖు చూచుకోనీయండి" అని వీర్రాజు గబగబా కాల్ లెటర్ తిరగవేయ సాగాడు. అపుడు సైకిలతనికి కోపంవచ్చి 'ఆ లెటర్' లాక్కున్నాడు.

"నా లెటర్ నాకిచ్చేయండీ" అని వీర్రాజు 'ముందు నాపనిచేసీయని' సైకిలతను వాదులాడుకొంటుండగా, అపుడే వచ్చిన శేషయ్య "ఏమయింది ఏమయింద"ని వీర్రాజుని అడిగినాడు. "ఏమిలేదండీ! నాకు యింటర్వ్యూ వచ్చిందండీ! అందులో, తారీఖు చూచుకుంటున్నాను!" అని శేషయ్యతో వీర్రాజు చెప్పేడు.

"ఏమయ్యా! మీ దగ్గరే సైకిలు పంపు వున్నదని, యిక్కడ మరే సైకిలు షాపులేదని, మీ యిష్టమైనపుడే పని చేస్తారా?" అని సైకిలతను కోపంగా అన్నాడు.

"ఏవోయ్ ముందు పనిచేసి పంపించలేకపోయేవా! తర్వాత చూచుకోలేకపోయేవా!" అని శేషయ్య వీర్రాజుతో అన్నాడు. దాంతో వీర్రాజు ముఖం చిన్నబుచ్చుకొని సైకిలికి కొట్టవలసిన గాలి కొట్టేడు. "చూడబ్బాయి! కాల్ రాగానే నీకు ఎంత ఆత్రత వచ్చిందో అలాగే నాకుగూడ ఆత్రుతకలిగించే అర్జంటు పనులుంటాయని తెలుసుకోవోయ్" అని కాల్ లెటర్ యిచ్చి, సైకిల్ తీసికొని పదిపైసలు చేతిలో పడేసి వెళ్ళిపోయాడు సైకిలతను.

అపుడు శేషయ్యకూడా "ఇక్కడకు వచ్చిన వారితో తగాయిదాలు పెట్టుకోకు. అలా పెట్టుకుంటే మాత్రం పని మానెయ్యి" అని వీర్రాజుతో చెప్పేడు. "ఏదో పొరపాటు అయిందండీ! ఇంకెపుడు అలా చేయను!" అని వీర్రాజు శేషయ్యతో సర్ది చెప్పుకున్నాడు. "ఇపుడు నా పరిస్థితి అలా ఉండబట్టే కదా! నన్ను శేషయ్య అనగలిగాడు, లేకపోతే అనగలిగుతాడా, అంటే నేను వూరుకుంటానా?" అని వీర్రాజు మనసులో అనుకొని బాధపడి పనిలో నిమగ్నుడయ్యేడు.

ఆరాత్రి తనకివచ్చిన కాల్ లెటర్ తీసికొని కిరోసిన్ దీపము పెట్టి చదువుకున్నాడు. "అందులో యింటర్వ్యూ జిల్లా కలెక్టరు స్వయంగా జరుపుతాడని, యింటర్వ్యూలో మాత్రం నెగ్గితే వచ్చే వుద్యోగం పర్మనెంటు" అని వుంది. వీర్రాజు భోంచేసి, పడుకున్నాను. మనసు యేవేవో ఆలోచించడం మొదలుపెట్టింది. ఆ తియ్యటి ఊహాలతో నిదురలోకి జారిపోయాడు.

★ ★ ★

ఆరోజు యింటర్వ్యూకి వెళ్ళి, తను జిల్లా కలెక్టరు అడిగిన ప్రశ్నలకు సమాధానములు బాగా చెప్పేడు. అందుకు యింటర్వ్యూలో సెలెక్టు అయినందున తాలూకా ఆఫీసులో క్లర్కుగా అపాయింటుమెంటు ఆర్డర్సు వచ్చాయి. వీర్రాజు పొంగిపోయి, తన పల్లెకివచ్చి "నాకు వుద్యోగం వచ్చేసిందమ్మ, నాకు వుద్యోగం వచ్చేసింది చెల్లాయి" అని తల్లితో, చెల్లాయితో చెప్పి మరునాడు పట్టణంకు తీసికొనిపోయాడు. తను పనిచేస్తూన్న ఆఫీసుకి దగ్గరలో చిన్న పెంకిటిల్లు అద్దెకు తీసికొన్నాడు. చెల్లాయి పెళ్ళిచేయటానికని దాచిన సొమ్ము రెండు వందలు రూపాయిలతో నెలంతా సరిపెట్టుకొన్నారు. నెలాఖరున జీతం తీసికొని యింటికి నెలకు సరిపడే బియ్యం. ఇతర పప్పు దినసులుకొన్నాడు. ఒకనాడు చెల్లాయి వచ్చి "అన్నయ్యా! నన్ను యీ వేళ నీతో సినిమాకి తీసికొని వెళ్ళవా" అని తనని ప్రాధేయపడింది.

"యీవేళకాదు, రేపు వెళ్దాము. నాకు ఒంట్లో బాగాలే"దని మంచంమీద మేనువాల్చాడు. యీ వేళ తీసి కెళ్ళు అని భుజంపట్టుకొని అడగ్గా, "హేయ్! నీకాక్కడేంటి చెప్పింది" అని విదిలించి కసురుకొన్నాడు. అపుడే తనని లేపుదామని వచ్చిన చెల్లాయిచూచి "ఏంటన్నయ్యా కలవరిస్తూన్నావు! బారెడు పొద్దెక్కింది! లే!" అని లేపి వెళ్ళిపోయింది. "ఛీ! నేకన్నది కలా! లేదు నేకన్నకల నిజమవ్వాలి, యింటర్వ్యూలో వుద్యోగం తప్పకుండా రావాలి!" అని వీర్రాజు లేచి పెరటివైపు నడిచాడు.

వీర్రాజు యింటర్వ్యూకి వెళ్ళవలసిన రోజు అనుకొన్నట్లుగా వేగంగా నిదురనుండి లేవలేకపోయాడు. లేపలేదని చెల్లాయిని దెబ్బలాడేడు. ఎలాగైతే నేం గబగబా కాలకృత్యాలు తీర్చుకొని, బట్టలు తొడుక్కొని యింటర్వ్యూకి బయలుదేరేడు. అపుడు వర్షం కుండపోతగా కురుస్తూంది. వర్షాన్ని లెక్కచేయకుండా వీర్రాజు తిన్నగా మెయిన్ రోడ్డెక్కి అపుడు



బాలయ్య సమర్పించు
"ఈనాటి బంధం - ఏనాటిదో" లో
అల్లు రామలింగయ్య.

వచ్చిన బస్సును ఆపుచేసి పట్టణంవెళ్ళి, అక్కడ దిగి కాలినడకతో గబగబా కలెక్టరు ఆఫీసువైపు నడవ సాగాడు.

ఆ నడకలో ఏవో ఊహించుకొని, ఊహలోపడి రోడ్డుకు అడ్డంగావచ్చాడు. వెంటనే వెనుకనుంచి స్పీడుగా వస్తూన్న కలెక్టరుగారమ్మాయి కారు వీర్రాజుని గుద్దింది. కారు బేక్ వీల్ క్రింద పడిన వీర్రాజుకి యాక్సిడెంటులో ఎడమకాలు విరిగింది. వెంటనే ఆస్పత్రిలో చేర్పించారు. 'అపాయంలేదని' కలెక్టరుగా రమ్మాయితో డాక్టరు గారు చెప్పేరు. అపుడు కలెక్టరుగారమ్మాయి తండ్రిగారికి యీ విషయము ఫోన్ చేసింది.

ఇంటర్వ్యూ అయిపోగానే కలెక్టరుగారు పి.ఎ. తో ఆస్పత్రికి వచ్చేరు. వీర్రాజుని పలకరించారు. వీర్రాజు కారుక్రిందపడి కాలు విరగొట్టికొన్నందుకు బాధపడలేదు. తన కుటుంబ పరిస్థితి, తన పరిస్థితి అంతాచెప్పి తప్ప కుండా ఉద్యోగం యిప్పించవలసినదిగా కలెక్టరుగారిని ప్రాధేయపడ్డాడు. అందుకు కలెక్టరు "డోంట్ వర్రీ వీర్రాజు, ఐ విల్ ట్రై" అని చెప్పి వెళ్ళిపోయాడు. వీర్రాజు ఆరోగ్యం చేకూరింది. కాని కలెక్టరు దగ్గర నుంచి ఏవిషయము తెలియలేదు. డిస్చార్జి చేసేస్తామని డాక్టరు చెప్పేసి వెళ్ళిపోయాడు.

అంతలో పి.ఎ. వచ్చి ఐదొందలు రూపాయిలున్న కవరు వీర్రాజు చేతిలోపెట్టెడు. "మిస్టర్! వీర్రాజు! ఈడబ్బు తీసికొని నీ వూరెళ్ళి ఏదైనా చిన్న దుకాణం పెట్టుకో! కలెక్టరుగారు అవకాశం చిక్కినపుడు జాబు నేయిస్తానన్నారు"

ఆమాటలు విన్న వీర్రాజుకి షాక్ తగిలినట్టుంది. భూమి గుండ్రంగా ఒక్కమారు తిరిగినట్లయింది. మొదలు నరికిన మ్రానులా వొక్కసారిగా బెడ్ మీద పడిపోయాడు.

---

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రమూ బాధ్యులుకాదు. —సంపాదకుడు.

---

# ★ ఎదురిల్లు ★

* రచన: వి. విజయలక్ష్మి. *

అప్పుడే తలుపుపై 'దబదబ' శబ్దంతోపాటు గాజుల 'గలగల' సమ్మిళితమైన అపరిచిత గొంతుకను విని నిద్రవచ్చీరాని కళ్ళతో విసురుగావెళ్ళి తలుపు తెరిచింది ఊర్మిళ.

ఎవరో అపరిచితురాలు ఆకుపచ్చని వొంటి పొర చీర లోపలినుండి మిలమిల మెరుస్తున్న జంట మంగళ సూత్రలు ట్యూబు లైటు కాంతిలో మెరుస్తున్నాయి ఊర్మిళ కళ్ళకు. "ఏమండీ! నిద్రలో ఉన్నట్లున్నారు" అంది వచ్చినావిడ. ఊర్మిళ అరమోడ్పుగా వాలిఉన్న కళ్ళను చూచి, ఇన్ని ఇళ్ళు పిలిచేటప్పటికి ఇంత ఆలస్యం అయిందని, తన ఆలస్యాన్ని తెలియజేసింది బొట్టుపెడుతూ.

"లేదండీ! ఇప్పుడే పడుకున్నాను" అంది. వచ్చి నావిడ ఎవరూ—అని మనసులో అనుకుంటూ ఊర్మిళ. "ఏమండీ! మేం రాత్రికి మీ ఎదురింటిలో దిగుతున్నాం! తప్పక రండీ!" అంటూ, దారితీసింది వచ్చినంత సేపు కూడ వుండకుండా యెటుపులా.

అలా వచ్చి వెళ్ళిపోతున్న ఆమెను వీధివరకూ వెళ్ళి చూస్తూ నిలబడింది ఊర్మిళ.

కనకాంబరాలు, మల్లెపువ్వులూ కలిపి తురుముకుంది ఆవిడ. తలలో ఆకుపచ్చ చీరలో అవయవ సౌష్ఠవం చూస్తున్నవారిని మంత్రముగ్దుని చేస్తుంది. ఇదే ఆలో చిస్తూ తిరిగివచ్చిన ఊర్మిళ మంచంమీద మేనువాల్చింది.

తెలుపు దుప్పటి పరచిన 'డన్‌లప్' పరుపు పై ఫుల్ వాయిల్ నల్ల చీర, అదేరంగు జాకెట్టు వేసుకొని ఆలోచనగా అటుతిరిగి పడుకున్నది ఊర్మిళ. అరు విచ్చిన మల్లెదండ, ఆ గదినంతనూ గుబాళింపచేసి నిదుర రాని ఊర్మిళను విడువలేక వాడిపోవడానికి సిద్ధపడిన మల్లెదండను వాసనచూస్తూ అబ్బ! ఎంత సువాసనో, అని ఆఘ్రాణించింది మైమరచి ఊర్మిళ.